శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## వైభవంగా మాఘ పౌర్ణమి గరుడ మహోత్సవం



**బిట్రగుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం మాఘ పౌర్ణమి సందర్భంగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి గరుడ సేవ మహోత్సవం అత్యంత కనులవిందుగా జరిగింది. వైఖానస సంప్రదాయ ప్రకారం తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా ప్రతి నెల పౌర్ణమి రోజున శ్రీవారి గరుడ సేవ నిర్వహిస్తుండటం తెలిసిందే. దేవస్థానంలో ఆదివారం జరిగిన ఈ గరుడ సేవ మహోత్సవానికి ఉభయకర్తలుగా దగదర్తి మండలం దగదర్తి గ్రామానికి చెందిన తాళ్ళూరి ప్రసాద్‌నాయుడు దంపతులు వ్యవహరించారు. దేవస్థానం చుట్టూ ప్రత్యేక అలంకరణతో గోవిందనామస్మరణతో జరిగిన ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాధాకృష్ణ, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## 8 నుండి మండలంలో కేంద్ర అధికారుల బృందం పర్యటన

**బిట్రగుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈ నెల 8,9 తేదిలలో కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను పరిశీలించేందుకు ఉన్నతాధికారుల బృందం వస్తున్నట్లు ఎంపిడివో ఆర్.గోవిందరావు తెలిపారు. 8న మండలంలోని జక్కేపల్లిగూడూరు, సుందరగిరివారికండ్రిక, 9వ తేదిన ఉమామహేశ్వరపురం గ్రామాలలో పర్యటించనున్నారని కావున ఈ బృందం పర్యటనలో మండలంలోని అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన ఆదేశించారు.

## బోజ్జనపల్లి వద్ద ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి



**రాపూరు,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త** రాపూరు మండలంలోని బోజ్జనపల్లి గ్రామ సమీపంలో నెల్లూరు రోడ్డుపై ఆటో బోల్తా పడిన సంఘటనలో కె. పెంచలయ్య(52), ఆదివారం మృతి చెందాడు. ఇందుకు సంబందించి రాపూరు ఎస్‌ఐ కాంతి కుమార్ తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. డక్కిలి మండలం దేవులపల్లి గ్రామానికి చెందిన కుదిపిగుంట పెంచలయ్య, రాపూరు మండలంలోని పోకూరుపల్లిలో నిమ్మతోటను లీజుకు తీసుకున్నాడు. ఈ క్రమంలో తోట దగ్గరికి వెళ్లేందుకు తమ గ్రామానికి చెందిన రోడ్డు కూలీలు పనికి వెళ్లేందుకు వెలుతున్న ఆటోలో ఎక్కాడు. ఈయన ప్రయాణిస్తున్న ఆటో బోజ్జనపల్లి గ్రామం వద్ద నెల్లూరు రోడ్డుపై అదుపతప్పి బోల్తా పడటంతో పెంచలయ్య స్పృహతప్పిపడిపోయాడు.వేంటనే బాదితుడిని చికిత్స నిమిత్తం రాపూరు ఆసుపత్రికి తీసుకువెల్లగా అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులుతెలిపారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తోలిపారు.

**మరో ప్రమాదంలో వ్యక్తి మృతి**

ఆత్మకూరు మండలం,నెల్లూరుపాళెంకు చెందిన వల్లేపు మురళీ(40), తన గ్రామం నుండి తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తికి ఆటోలో బిరువాను తీసుకోని వెలుతుండగా రాపూరు మండలంలోని సిద్దవరం గ్రామ సమీపంలోమూత్ర విసర్జన నిమిత్తం ఆటోలోనుండి కిందకి దిగి పడిపోయాడు. దీంతో అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ కాంతి కుమార్ తెలిపారు.

## ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న చిన్నారి మృతి



రాపూరు మండలంలోని ఏపూరు గ్రామం వద్ద శనివారం బైక్‌ను ఇన్నోవా వాహనం ఢీకోన్న సంఘటనలో తీవ్రంగా గాయపడి చికిత్స పోందుతున్న గంగోడి సిద్ధార్ధ (9),ఆదివారం ఆసుపత్రిలో మృతి చెందాడు. ప్రమాదం జరిగినప్రదేశంలో చిన్నారి తండ్రి గంగోడి రాణా ప్రతాప్, సోదరి వైష్ణవి అక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ప్రమాదంలో మృతి చెందిన వారి సంఖ్య 3 కి చేరింది. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ కోటేశ్వర రావు తెలిపారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**చేజర్ల,ఫిబ్రవరి5ప్రభాతవార్త:** చేజర్ల మండలం చిత్తలూరుకు చెందిన గుండపనేని రత్నయ్య (60) అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. ఈమేరకు ఆదివారం కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదూరుపల్లిలోని అటవీప్రాంతంలో ఒక నీటి గుంటలో మ ృతదేహాన్ని గమనించిన జీవాల కాపర్లు ఇచ్చిన సమాచారం మేరకు మృతదేహాన్ని గుర్తించారు. కుటుంబ కలహాలా లేక మరేకారణంతో మృతిచెంది ఉంటాడా అన్న విషయమై విచారణలో తేలనుంది.

## వేధింపులు తాళలేక మహిళ ఆత్మహత్య

**గుడ్లూరు,ఫిబ్రవరి5, ప్రభాతవార్త** కుటుంబసభ్యుల వేదింపులు తట్టుకోలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుడ్లూరు మండలం రావూరులో జరిగింది.గుడ్లూరు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గొల్లప్రోలు దివ్య(21) ఆదివారం తన ఇంట్లో ఉరి వేసుకుని మృతిచెందింది.ఆమె తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు.మృతురాలి స్వగ్రామం దగదర్తి మండలం బి.గుడిపాడు.ఆమెను కొన్నేళ్ల క్రితం రావూరుకు చెందిన వెంకట రాజేంద్రతో వివాహం జరిగింది.ఆమెకు మూర్ ్చ రోగం ఉన్నట్లు భర్త కుటుంబసభ్యులు తరచూ వేదిస్తున్నట్లు పోలీసులు చెప్పారు.ఆ వేదింపులు తాళలేక ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.ఈ మేరకు మృతురాలి తల్లిదండ్రులు దివ్య భర్త రాజేంద్ర కుటుంబసభ్యులపై ఫిర్యాదు చేశారు.పోలీసులు విచారణ జరిపి కందుకూరు డిఎస్పీ శ్రీనివాసరావుకు సమాచారం అందించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కావలి తరలించారు. అనంతరం బంధువులకు అప్పజెప్పారు.ఈ ఘటనలో గొల్లప్రోలు రాజేంద్ర,అత్త రామతులసమ్మ,మామ సుబ్బారావు పై కేసు నమోదు చేశారు.

## వెటరన్ క్రీడా పోటీలలో నెల్లూరీయుల ప్రతిభ



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈ నెల 2వ తేది నుంచి 4వ తేది వరకు 5వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్, గేమ్స్ క్రీడా పోటీలు జరిగాయి. ఈ పోటీలలో నెల్లూరు జిల్లా క్రీడాకారులు తమ సత్తాను చాటిచెప్పారు. ఈ క్రీడా పోటీల్లో ఆంధ్ర రాష్ట్రం తరపున నెల్లూరు జిల్లా నుంచి 13 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. మొత్తం 32 బంగారు, 9 వెండి, 5 కాంస్య పతకాలు కైవసం చేసుకొని ప్రతిభను చాటిచెప్పారు. కావలికి చెందిన వై.కోటేశ్వరమ్మ 75+ విభాగంలో పాల్గొని బంగారు పతకాలు దక్కించుకున్నారు. జె.వసుంధర 5 బంగారు పతకాలు సాధించారు. 50+లో పి.రాజగోపాల్ మూడు బంగారు పతకాలు సాధించారు. 40+ విభాగంలో కె.సునీత బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. 35+ విభాగంలో ఎ.జయలక్ష్మి వెండి, కాంస్య పతకాలు సాధించారు. 65+ విభాగంలో ఎ.తులసమ్మ వెండి పతకాలు సాధించారు. లలిత వెండి పతకం సాధించారు. 60+ విభాగంలో కె.వరలక్ష్మి బంగారు, కాంస్య పతకలు సాధించారు. బి.హైమావతి బంగారు, వెండి, కాంస్య పతకాలు సాధించారు. 80+ విభాగంలో కావలి కళ్యాణమండపం యజమాని దుగ్గిశెట్టి బాలకొండయ్య బంగారు, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. కె.రామిరెడ్డి వెండి పతకం దక్కించుకున్నారు. 50+ విభాగంలో డి.వెంకట పద్మావతి వెండి పతకం సాధించారు. 65+ విభాగంలో యం.పార్వతిశంకర్ వెండి, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన ఈ క్రీడాకారులను కావలీయులు ప్రత్యేకంగా అభినందించారు.

## గంధమహోత్సవం ప్రారంభం 14న

**మర్రిపాడు,ఫిబ్రవరి5ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరంలో వెలసియున్న శ్రీశ్రీహజరత్ నజర్-ఎ-ఆలం షాహజద్‌బాబా 232వ గంధమహోత్సవం వేడుకలను14వ తేది మంగళవారం రాత్రి ప్రారంభమవుతుందని దర్గా నిర్వాహకులు తెలిపారు. 15వ తేదీ బుధవారం తెల్లవారుజామున గంధం సయ్యద్‌అజిముల్లా షా ప్రధమ కుమారులు కరిముల్లా గృహము నుండి తెనాలి బాండ్ ఫకీర్ల డప్పుల నడుమ గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా తిరిగి గంధం దర్గాకు చేరుతుందని, దర్గాలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం ప్రసాదం భక్తులకు పంచిపెడతారని తెలిపారు. దర్గా దర్శనానికి వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు.

## ఇడిమేపల్లి బ్రాంచ్ కెనాల్ ఆక్రమణ- అడ్డుకున్న స్థానికులు





**వెంకటాచలం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గత వారం రోజులుగా చింతగుంట చెరువు సమీపంలో ఉన్న ఇడిమేపల్లి బ్రాంచ్ కెనాల్ కాలువను ఆక్రమించి పనులు చేపట్టారు. దీంతో ఆదివారం స్థానిక గ్రామస్థులు ఆక్రమణ పనులను అడ్డుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య వాదనలు చోటు చేసుకున్నాయి. స్థానిక గ్రామస్థులు 40 సంవత్సరాల నుంచి ఉన్న ఇడిమేపల్లి బ్రాంచ్ కెనాల్‌ను ఎలా ఆక్రమిస్తున్నారు.. కాలువ గట్టు మట్టిని ఏ విధంగా తరలించి చెట్లకు తోలతారని నిలదీశారు.

దీంతో స్థానికులు ఇరిగేషన్ డీఈ గురజాల, ఏఈ సుధీర్‌కు ఫిర్యాదు చేశారు. ఇరిగేషన్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని కాలువను పరిశీలించి అక్కడ పనులను నిలుపుదల చేశారు. స్థానికులు 40 సంవత్సరాలుగా కాలువ ఉందని, ఇప్పుడు కాలువను తొలగించి ఆక్రమిస్తే 3 చెరువులకు సాగునీరు అందే కాలువ పోవడం ఏమిటని వాపోయారు. దీనిపై ఎంత భూమి కొనుగోలు చేశారు... కొనుగోలు చేసిన భూమి పట్టా భూమా లేదా ప్రైవేటు భూమా అధికారులు సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణలు జరిగి ఉంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై డీఈని వివరణ కోరగా సర్వే నిర్వహించి ఇరిగేషన్ ఈఈతో చర్చించి ఆక్రమణలు జరిగాయని నిర్ధారణ అయితే వారిపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

## ప్రభుత్వానికి అండా దండా మీరే: ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



**చేజర్ల,ఫిబ్రవరి5ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి మెరుగైన ఫలితాలు ఇచ్చేలా చూసి ప్రభుత్వానికి అండదండగా నిలుస్తూ ప్రభుత్వ కీర్తిని నిలబెట్టాల్సిన బాధ్యత వాలంటీర్లు , గృహసారథులదేనని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం చేజర్లలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులందరికీ సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వాలంటీర్లదేనన్నారు. జగనన్న నమ్మకం ఉంచి ప్రజలవద్దకే పాలనను తీసుకువచ్చేందుకు ఏర్పాటు చేసిన గృహ సారథులు , సచివాలయ కన్వీనర్లు జగనన్న నమ్మకాన్ని నిలబెట్టాలని ఆయన పేర్కొన్నారు. అందరూ అంకితభావంతో పనిచేసి పార్టీకి అండగా నిలవాలని మరోసారి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు అందరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలకులు గురుమోహన్ మాట్లాడుతూ వాలంటీర్ల వ్యవస్థ జగన్న ఏర్పాటు చేసుకున్న వ్యవస్థ అని ఈ వాలంటీర్లతోపాటు నూతనంగా ఏర్పాటు చేసిన గృహసారథులు , సచివాలయ కన్వీనర్లు కలిసి పార్టీని బలోపేతం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈవ్యవస్థ జగనన్నకు కళ్ళులాంటివన్నారు. వాలంటీర్లను త్వరలో రెగ్యులర్ చేసేలా జగనన్న పథకం ఏర్పాటు చేస్తున్నారని గురుమోహన్ పేర్కొన్నారు .సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు రెండవసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకునేందుకు కృషి చేయాలన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలతో ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. గ్రామాల్లో అర్హులను కలిసి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా విచారించాలన్నారు. వాలంటీర్లు ఖచ్చితంగా పనిచేస్తే అసలైన లబ్ధిదారు లకు న్యాయం జరుగుతుందన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు నిర్వహిం చాల్సిన విధులు, బాధ్యతల గురించి ఆయన తెలిపారు. వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి , వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలి రెడ్డి సుధాకర్‌రెడ్డి , చేజర్ల పిఎసిఎస్ అధ్య క్షుడు బూదళ వీరరాఘవరెడ్డి, సర్పంచ్ ఆవుల వెంకటేశ్వర్లు, వైసిపి సీనియర్ నేత పూనూరు బాలగంగాధర్‌రెడ్డి , వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసిన జగనన్న



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సతీమణి ఆదిలక్ష్మి తెలిపారు. కావలి పట్టణ పాతవూరులోని మున్సిపల్ హైస్కూలు ఆవరణలో నూతన భవన నిర్మాణానికి ఆమె ఆదవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నాడు-నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. విద్య వుంటే ఏదైనా సాధించవచ్చునన్న భావనతో ముఖ్యమంత్రి విద్యకు పెద్దపీట వేశారన్నారు. ప్రతి ఒక్కరు బిడ్డల్ని బాగా చదివించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్,పొనుగోటి అనూరాధ, కనపర్తి రాజశేఖర్, తిరివీధి ప్రసాద్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), వైసిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సతీమణి ఆదిలక్ష్మికి అపూర్వస్వాగతం పలికారు.

## కోనలో వైభవంగా నృసింహుని పుష్పయాగం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 05 ప్రభాతవార్త** ( ఎ వ ఋ ఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో ఆదివారం మాఘ పూర్ణిమ సందర్భంగా శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామికి వైభవంగా పుష్పయాగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులకు వైభవంగా పాలు,పెరుగు,నెయ్యి, తేనే, పసుపు,కుంకుమ,చందనం, పన్నీరు,పలు రకాలైన సుగంధద్రవ్యాలు, వివిధ రకాలైన పండ్ల రసాలతో ప్రత్యేకంగా వేదపండితులు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు వివిధ రకాలైన పుష్పాలతో స్వామి వారికి ప్రత్యేకంగా పుష్పయాగం నిర్వహించారు. ఈసందర్భగాస్వామి వారి ఆస్థాన మండలంలో వివిధ రకాల పుష్పాలతో మందిరంలో రంగవల్లులు వేశారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గోనుపల్లి గ్రామానికి చెందిన మద్దిశెట్టి చిరంజీవి ఆయన ధర్మపత్తి దేవసేనలు వ్యవహరించారు. ఆలయ వేధపండితులు వేదాసర్వచనం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారికి నిర్వహించిన పూజా కార్యక్రమంలోపాల్గోని స్వామి వారికి నిర్వహించిన పుష్పయాగాన్ని తిలకించి పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చినభక్తులకు కావలసిన బోజన,వసతీ ఏర్పాట్లను ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, సహాయక కమీషనర్ కోవూరుజనార్ధన్ రెడ్డిలు పర్యవేక్షించారు. స్వామి వారికి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామిలతో పాటు అర్చక స్వాములు శశి స్వామి, వేదపండితులు త్రినాధ్ స్వామి, నాగరాజ స్వామి తదితరులు నిర్వహించారు.

## ప్రభుత్వం అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** యువత స్వయం ఉపాధి రంగాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకుని అబివృద్ధిలోకి రావాలనే ప్రధాన ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను యువత పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర బృందం కమిటీ సభ్యులు ఏ. శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండలం కేఎస్ఎన్ కాలేజీలో జరుగుతున్న ధీనదయాల్ ఉద్యోగ గ్రామీణ వికాస్ యోజన పథకం కింద నిర్వహిస్తున్న కంప్యూటర్ ట్రైనింగ్ శిక్షణా కేంద్రాన్ని ఆదివారం వారు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంలో శిక్షణ పొందుతున్న ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నెలకు 90 వేల రూపాయలను వ్యయం చేస్తుందని, దీనిని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కేంద్రంలో విద్యార్థులకు టిఫెన్, భోజనం వసతితో పాటు అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ద్వారానే అమలు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ శిక్షణా కేంద్రాన్ని వారు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసు కుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఆయన కాలేజీలో వసతి గృహం, మెస్, కంప్యూటర్ శిక్షణా కేంద్రాన్ని నిశితంగా పరిశీలించి విద్యార్థులను అడిగి పలు విషయాలను తెలుసుకున్నారు.

## వైభవంగా శ్రీ రమాదేవి సమేత సత్యనారాయణస్వామి సామూహిక వ్రతం





**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని శ్రీకామాక్షిదేవి సమేత సంగమేశ్వరుని సన్నిధిలో శ్రీరమాదేవి సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి సామూహిక వ్రతం అత్యంత భక్తి శ్రద్ధల నడుమ నిర్వహించారు.దంపతులు అత్యంత భక్తితో ఈ వ్రతాన్ని నిర్వహించారు. అర్చకులు శ్రీవీరవెంకట సత్యనారాయణస్వామి వారి వ్రతం యొుక్క గోప్పతనాన్ని గురించి భక్తులకు వివరించారు.వ్రతం అనంతరం భక్తులకు పంచామృతం,స్వామి వారి ప్రసాదాన్ని అందించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయి గ్రామోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** వ్యాసపౌర్ణమి సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీమలి ్లకార్జున స్వామి, కామాక్షితాయి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈకార్యక్రమానికి ఉభయకర్తలుగా జొన్నవాడకు చెందిన పిళి ్లళ్ళై మల్లికార్జున దంపతులు వ్యవహారిం చారు. కార్యక్రమాలను ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు, దేవస్దాన సహాయ కమీషనర్ జొల్లు వెంకటసుబ్బయ్య దేవస్దాన పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్ పర్యవేక్షించారు.

## ఊటుకూరులో ఉచిత దంతవైద్యశిబిరం




**వింజమూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు గ్రామంలో ఆదివారం సర్పంచ్ రొడ్డా వెంగమ్మ ఆధ్వర్యంలో ఉచిత దంతవైద్యశిబిరాన్ని నిర్వహించారు. వింజమూరు పట్టణంలోని పూజా డెంటల్ క్లినిక్ డాక్టర్ చంద్రన్‌తేజ గ్రామంలో దంత సమస్యలతో బాధపడేవారికి పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, సచివాలయ కన్వీనర్ ధనాల సాయిరత్నం, నాయకులు ధనాల రమణయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజల్లో జగన్‌పైనే విశ్వాసం




**కందుకూరు, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:**ప్రజల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పట్ల విశ్వాసం ఉందని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను సమ దృష్టితో చూసి అభివృద్ధికి నాంది పలికారని చెప్పారు.ఆదివారం లింగసముద్రంలో సచివాలయ కన్వీనర్లు,వాలంటీర్లు,గృహసారధుల అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వైసీపి నియోజకవర్గ పరిశీలకులు కొమ్మూరి కనకారావు హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన పట్ల ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి గ్రామస్థాయిలో పరిపాలనకు నాందిపలకడం అభినందనీయమన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారటీలకు సంక్షేమ పథకాలతోపాటు రాజకీయ పదవులు కూడా ఇవ్వడం ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికే చెల్లిందన్నారు.ప్రజల కోసం నిరంతరం పని చేస్తున్న ముఖ్యమ ంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని చెప్పారు.ఈ సందర్భంగా కనకారావు మాట్లాడుతూ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇప్పటి నుంచి జాగ్రత్త పడి ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరించి వారిని వైసీపీ వైపుఉండేలా చూడాల్సిన బాధ్యత గృహసారధులకు ఉందన్నారు.కార్యక్రమం అనంతరం గృహసారధులకు నియామకపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెన్నా కృష్ణయ్య,పార్టీ కన్వీనర్ తిరుపతిరెడ్డి,వైసీపీ నేతలు కృష్ణారెడ్డి తదితరులు హాజరైయ్యారు.

## అభివృద్ధి చేయాల్సిన బాధ్యత వైసీపీ నేతలదే



**కందుకూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**కందుకూరు నియోజకవర్గ ప్రజలు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా,ఒకసారి మంత్రిగా స్థానిక శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డికి అవకాశం కల్పించారని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ఆయన భుజస్కందాలపై ఉందని టిడిపిఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.ఆదివారం పాత్రికేయుల సమావేశంలో పలు అంశాలపై మాట్లాడారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు మున్సిపాలిటీకి ఆదాయం రావడంలేదని ఎమ్మెల్యేప్రస్తావించడం ఏమిటని ప్రశ్నించారు.ఆయన గతంలో మున్సిపల్ మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు.అయినామున్సిపాలిటీకి ఆదాయం లేకపోవడం ఎవరి తప్పిదమని ప్రశ్నించారు.మున్సిపల్ అధికారులు సరిగా పనిచేయడంలేదని చెప్పారు.కావాల్సిన నిధులు సమకూర్చడంలో ప్రభుత్వం తప్పిదం కాదా అని సూటిగా ప్రశ్నించారు.పట్టణంలో 80లక్షల వ్యయంతో మాంసం మార్కెట్ నిర్మిస్తే ఇంతవరకు అక్కడ మాంసం విక్రయాలకు ఎందుకు అనుమతించలేకపోయారో చెప్పాలన్నారు.ఆదాయ మార్గాలు ఎన్నో ఉన్నా అధికారులు,ఇక్కడ ప్రజాప్రతినిధులు విఫలంమూలంగా మున్సిపాలిటీ అభివృద్ధి చెందలేదని స్పష్టంచేశారు.గతంలో గుండంకట్ట,ముత్యాల కుంటలో వాకింగ్‌ట్రాక్ వేస్తే ఎందుకు పాడుపరిచారని ప్రశ్నించారు.కొత్త ఆసుపత్రులు నిర్మాణం సంతోషకరమైనా ఉన్న ఆసుపత్రిని నిర్వీర్యం చేస్తున్నారని నాగేశ్వరరావు పేర్కొన్నారు.100పడకల ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది లేరని అది ఎవరి తప్పిదమని ఆయన అన్నారు.రాత్రివేళల చికిత్స కోసం వచ్చినా వైద్యులు లేకపోవడం దురదృష్టకరమన్నారు.నియోజకవర్గంలో రెవెన్యూ అధికారులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.కోర్టు ఆదేశాలను కూడా దిక్కరిస్తున్నారని చెప్పారు.ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యుడు దివి శివరాంతో పాటు పలువురు తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

## అంకమ్మ గుడికి విరాళం

**కందుకూరు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీ అంకమ్మతల్లి ఆలయ పున:నిర్మాణం కోసం ప్రతి రోజూ భక్తులు విరాళం ఇవ్వడానికి ముందుకువస్తున్నారు.ఆదివారం సన్నపరెడ్డి నారపరెడ్డి,ధర్మపత్ని కళ్యాణి కుటుంబసభ్యులు 30,832రూ నగదును అందజేశారు.అలాగే ముచ్చు వేణు ధర్మపత్ని సుజాత 5,444రూ బంగారు యంత్రానికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ పున:నిర్మాణ కమిటీ సభ్యులు వై.వెంకటరెడ్డి,మాదాల మాల్యాద్రి,ఆవుల మాధవరావు విరాళం అందజేసిన కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## శ్రావణి కుటుంబానికి బ్రాహ్మణ మహాసంఘం ఆర్ధిక సహాయం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని శ్రావణి కుటుంబానికి కావలి బ్రాహ్మణ మహాసంఘం నేతలు నగదు, ఫలసరుకులను అందజేశారు. ఆదివారం ఆమె నివాసానికి బ్రాహ్మణ మహాసంఘం అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎ.వి.రమణమూర్తి, వెంగళ రావునగర్ ప్రధాన కార్యదర్శి ఎ.వి.చలపతిరావులు వెళ్లారు. శ్రావణి కుటుంబానికి 9 వేల రూపాయల నగదు, నాలుగు వేల రూపాయలు విలువ చేసే ఫల సరుకులను అందజేశారు. అండగా వుంటామని భరోసా ఇచ్చారు.

## ఆటోమెబైల్ డీలర్స్ క్రికెట్ చాంపియన్‌షిప్ విన్నర్‌గా భార్గవిఆటో



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త-విద్య:** సింహపురి స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక రెయిన్‌బో పాఠశాల క్రీడామైదానంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఆటోమొబైల్ కార్స్ డీలర్‌షిప్ చాంఫియన్‌ఫిఫ్ పోటీలను నిర్వహించారు. ఉత్సాహంగా సాగిన పోటీల్లో విజేతలుగా భార్గవి ఆటోమోబైల్ ప్రైవేట్‌లిమిటెడ్ నిలువగా, ద్వితీయ బహుమతిని నెక్సా ఆటోమెబైల్స్ సొంతం చేసుకోవటం జరిగింది. జట్టులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు పురస్కారానలు అందించారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి, వెంకటేశ్వర్లు, రాజేష్, మల్లిఖార్జున, శివకృష్ణ, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాపూరులో గ్రామ సచివాలయాల కన్వినర్‌లు,గృహసారధుల సమావేశం



**రాపూరు,ఫిబ్రవరి 05 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన రాపూరు పంచాయితీలోని మద్దెలమడుగు సెంటర్‌లో వున్న తెలుగుగంగ అతిధిగృహంలో సోమవారం ఉదయం 10 గంటలకు మండలంలోని గ్రామ సచివాలయాల కన్వినర్‌లు, గృహసారధులు, వైసిపి నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి వెంకటగిరి నియోజకర్గం వైసిపి సమన్వయకర్త, తిరుపతి జిల్లా వైసిపి అధ్యక్షుడు, రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,రాష్ట ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మేరిగ మురళీధర్, పార్టీ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి, ఐ ఫ్యాక్ జోనల్ ఇన్‌చార్జ్ శివశంకర్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరైతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని 18 గ్రామ సచివాలయల కన్వినర్‌లు, గృహసారధులు, ప్రజా ప్రతినిధులు,వైసిపి నాయకులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.ఏర్పాట్లు పరిశీలించిన స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సోమవారం రాపూరులోన మద్దెలమడుగు సెంటర్‌లో రాష్ట కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్, తిరుపతి జిల్లా వైసిపి ఆధ్యక్షుడు,వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించనున్నరాపూరు మండల సచివాలయాల కన్వినర్‌లు, గృహసారధుల సమావేశానికి సంబందించిన ఏర్పాట్లను ఆదివారం స్టేట్ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ మేరిగ మురళీధర్ పరిశీలించారు. ఈ యన వెంట మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీకిరెడ్డి శశిధర్ రెడ్డి తదితరులు వున్నారు.

## దేవస్ధాన ఆలయ భవనానికి శంకుస్ధాపన



**ఉలవపాడు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:** ఉలవపాడు మండలం కరేడులో శ్రీదేవీ,భూదేవి సమేత లక్ష్మీపతివారి దేవస్ధాన భవనానికి ఆదివారం కందుకూరుఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శంకుస్ధాపన చేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం భవన నిర్మాణానికి శాస్త్రోక్తంగా వేదపండితుల మంత్రోచ్ఛరణతో శంకుస్ధాపన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యుడు మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వ పరంగా ఆలయ పున:నిర్మాణాలకు సహకారం అందిస్తుందని చెప్పారు.ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ,ఎంపీపీతో పాటు వైయస్సార్‌సీపీ నాయకులు నల్లపురెడ్డి అజిత్‌కుమార్‌రెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి, పోకూరి లక్ష్మీ,ఎస్సై త్యాగరాజు,అధికారులు హాజరైయ్యారు.

## 7న గృహసారధులతో సమావేశం

**ఉలవపాడు,ఫిబ్రవరి5,ప్రభాతవార్త:**ఈ నెల 7వ తేదీన సచివాలయ కన్వీనర్లు,వార్డు వాలంటీర్లు, గృహసారధుల కోసం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డితో పాటు పరిశీలకులు కనకారావు హాజరవుతారని వైసీపీ నేతలు వెల్లడించారు.సమావేశానికి హాజరైనవారందరికీ ప్రచార సామాగ్రిని అందిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు వెల్లడించారు.

## ఆత్మకూరు, మర్రిపాడు మండలాల్లో ఎమ్మెల్యే పర్యటన నేటి నుండి

**ఆత్మకూరు,ఫిబ్రవరి5ప్రభాతవార్త:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సోమవారం నుండి ఆత్మకూరు,మర్రిపాడు మండలాల్లో పర్యటిస్తారని ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి సోమవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో ఆత్మకూరు రూరల్, 11.30గంటలకు ఆత్మకూరు టౌన్ సచివాలయం కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహిస్తారన్నారు. మర్రిపాడు మండలంలో మంగళవారం ఉదయం 11గంటలకు బ్రాహ్మణపల్లిలో ని మేకపాటి నివాసంలో మర్రిపాడు మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వాలంటీర్లతో సమావేశం నిర్వహిస్తారన్నారు. 6నుండి8వ తేదీ వరకు ప్రతి రోజు మధ్యాహ్నం 4.30గంటల నుండి మర్రిపాడు మండలం బూదవాడ సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వారు తెలిపారు .కావున వైసిపి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని వారు కోరారు.

## వీవీపాలెం, పోకూరులో ప్రత్యేక ఆదార్ కేంద్రాలు

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:**వలేటివారిపాలెంమండల ప్రజల సౌకర్యార్ధ ఆధార్ కార్డులో మార్పులు,చేర్పులు, సవరణలు నిమిత్తం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు.ఈ నెల 7,8 తేదీలలో వలేటివారిపాలెంలోనూ, 9,10తేదీలలో పోకూరు సచివాలయంలోనూ ఈ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.5 నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు ఆదార్‌కార్డుల జారీ, పేరు, చిరునామా,పోటోలలో మార్పుచేర్పులు నమోదుచేయునున్నట్లు ఆయన వివరించారు.పోన్ నంబరు లింక్‌చేయుటతోపాటు వేలిముద్రలు అప్‌డేట్ చేయు అవకాశం ఉందన్నారు.ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన సూచించారు.

## చుండిలో ఆశీస్సులు- అయ్యవారిపల్లెలో పరామర్శ



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండలంలోని చుండి జమీందారి కుటుంబవారసులైన నూతన వధూవరులు కామినేని జగదీష్‌కుమార్, జానవిలను ఆదివారం కందుకూరు తెదేపాఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు చుండిలోని వివాహవేదికను సందర్శించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షుడు చొప్పర రాఘవులు,టీడీపీ యూత్ నియోజకవర్గ కార్యదర్శి కామినేని అశోక్,నాయకులు వీరయ్య, మోడల్ స్కూలు ఛైర్మన్ వి.వి.సత్యనారాయణ,మేకల అశోక్ తదితరులు పాల్గొన్నారు.మృతుని వారసుల పరామర్శ:ఇటీవల అయ్యవారిపల్లెలో జరిగిన ఘర్షణలో మృతిచెందిన మల్లెల అంజయ్య కుటుంబ సభ్యులను ఆదివారం కందుకూరు తెదేపా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు.పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేతలు ఉప్పుటూరి పెదకొండయ్య (పొదుగునాయుడు), కూడలి బాస్కర్, సుబ్బారావు,పాలేటి కొండయ య్, పార్టీ అధ్యక్షుడు ఆవుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్‌నగర్‌లో చోరీ

**కావలి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కావలి పట్టణ తుఫాన్‌నగర్‌లో సుందరమూర్తి నివాసంలో గుర్తు తెలియని దుండగులు ప్రవేశించి లక్ష రూపాయలు పైచిలుకు నగలు, నగదు, గుడ్డలు చోరీ చేశారు. ఆదివారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో బాధితుడు ఫిర్యాదు చేశారు. ఇంటికి తాళాలు వేసి వుండగా గుర్తు తెలియని దుండగులు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించి పది వేల రూపాయల నగదు, రెండు సవర్ల తూకం కల్గిన బంగారు నగలు, చీరలు దొంగిలించినట్లు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బోరుగడ్డ దమ్ముంటే నేరుగా రా



**నెల్లూరు ఫిబ్రవరి 5, ప్రభాతవార్త-వైద్యం:** నీకు చేతనైతే మీ అభిమాన పార్టీ నేతలను నీ ఇష్టమొచ్చినట్లు తిట్టుకో, మా నేతలైన చంద్రబాబునాయుడు, లోకేష్‌లను అక్కడెక్కడి నుంచి ఫోనులో తిట్టడం కాదు, నీకు దమ్ము, ధైర్యం ఉంటే నెల్లూరుకి రారా నీ అంతు చూడకపోతే నేను నా తల్లిదండ్రులకే పుట్టలేదని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ బిసిసెల్ పార్లమెంటు అధ్యక్షుడు కప్పిర.శ్రీనివాసులురెడ్డి, నగర నియోజకవర్గ తెలుగుమహిళా అధ్యక్షురాలు కప్పిర.రేవతిలు ధ్వజమెత్తారు. ఆదివారం సంతపేటలోని మాగాణి వారి వీధిలో ఉన్న కప్పిర.శ్రీనివాసుల నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నెల్లూరు గ్రామీణ శాసనసభ్యుడుని బండి కట్టుకుని ఈడ్చుకుని పోతావని అంటున్నావ్, నీకు ఆయన దాకా పోయే అవసరం రాదు, నీకు ధైర్యం ఉంటే నెల్లూరుకు వచ్చే ముందు నువ్వు మగాడివి నెల్లూరుకి వస్తున్నానని తెలియచేసిరా, నిన్ను ఇక్కడ నేను ఉప్పు పాతర వెయ్యకపోతే నేను కప్పిర.శ్రీనివాసులురెడ్డినే కాదని సవాల్ చేశాడు. నీకు చంద్రబాబు, లోకేష్‌లు అక్కరలేదు నేను స్థానికుడిని నేను చాలు నీకు దమ్ముంటే, నువ్వు అంత మగాడివి అయితే రా తీవ్రస్థాయిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఒకాయన జిప్పులు ఇప్పే అనిల్‌కుమార్ యాదవ్ ఒక రకంగా మాట్లాడుతాడు, ఇంకొకాయన కోర్టుని దేవస్థానంగా భావించే ఆలయం లాంటి కోర్టులో ఫైల్స్‌ను దొంగతనం చేయించన వీళ్లా మా నాయకులను విమర్శించేదని మండిపడ్డారు. కనీసం కార్పొరేటర్‌గా కూడా ఎన్నిక కాని సజ్జల.రామకృష్ణారెడ్డి వాళ్ళు కూడా విమర్శించే స్థాయికి వచ్చారంటే వైసీపీ చేస్తున్న రాజకీయాలపై అసహ్యం వేస్తోందన్నారు. సజ్జల నీకు అరుపులు తప్ప వేరేది చేతకాని దద్దమ్మవని పిల్లి కంటే హీనుడని రామకృష్ణారెడ్డిని కప్పిర తీవ్రంగా విమర్శించాడు. అనిల్‌కుమార్‌యాదవ్, కాకాణిలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మీరు నా తల మీద వెంట్రుకని కూడా పీకలేరన్నారు. నిరంతరం అనిల్ నేను నిరుపేదని నిరుపేదని అని అంటున్న అనిల్ నేను వైసీపీలో చేరితే నాకు కోటిన్నర ఇస్తానని నీ తమ్ముడుతో రాయభారం నడిపావని మరి అంత ధనం నీకెలావచ్చిందని ప్రశ్నించాడు. గతంలో ఆనం.వివేకానందరెడ్డి నిన్ను దగ్గర పెట్టుకుని నీకు ఎమ్మెల్యే సీటు ఇప్పిస్తే ఆయన ఇంటికే పోయి ఆయనపై ధౌర్జన్యానికి పాల్పడతానని, ఆయనకి వెన్నుపోటు పొటిచింది నువ్వు కాదాని, నీ గురించి కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి నిన్న కాక మొన్న చెప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, అనిల్ నీకంటే వెన్నుపోటుదారుడు మరొకరు లేరన్నారు. నువ్వా మా నేతను విమర్శించేదని, నీకు ఆ అర్హత లేదన్నాడు. టీడీపీలో కార్యకర్తలు, నాయకులు, అధిష్టానం వరకు నీతి, నిబద్ధత కలిగి ఉన్నామన్నారు. ఇకపై ఎవరైనా మా నేతల జోలికి వస్తే వారి అంతు చూసేంత వరకు నిద్రపోమని, బోరుగడ్డ నీకు మరోసారి చెపుతున్నా చేవ ఉంటే నేరుగా నెల్లూరు రాని శ్రీనివాసులురెడ్డి సవాల్ విసిరారు. ఈ సమావేశంలో నాయకులు నారా.శ్రీనివాసులునాయుడు, వాసునాయుడు, విష్ణు, కుమార్, గునపాటి.కిషోర్, ఏనేటి.శ్రీనివాసులు, నెల్లూరు.మనోహర్, అశోక్, గోపి, సుమంత్, కోడూరు.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర రాకకోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నాం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ తెలుగుతేజం యవనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర రాక కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి టిడిపి పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం నారా లోకేష్ యువగళం పతాకాన్ని టిడిపి పార్టీ శ్రేణుల మధ్య మాలేపాటి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడారు. నారా లోకేష్ వంద కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యువగళం జెండాను ఆవిష్కరించడం జరిగిందన్నారు. ఈ జెండా ఎలా అయితే రెపరెపలాడుతుందో అదే విధంగా పాదయాత్ర కూడా కళకళలాడుతూ విజయవంతం కావాలని భగవంతుడిని కోరుతున్నామన్నారు. యువగళం పాదయాత్ర కావలి నియోజకవర్గానికి ఎప్పుడు వస్తుందా అని వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నామన్నారు. ఆయన వెంట నడిచేందుకు కావలి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా వున్నారన్నారు. తాము నాలుగు వేల మంది అనుకుంటే పది వేల మంది వరకు పాదయాత్రలో పాల్గొనేందుకు సిద్దంగా వున్నారన్నారు. 120 నియోజకవర్గాలు కలుపుతూ ఆయన పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఆంధ్ర రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకే నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు,షేక్ మస్తాన్, పందల రమణమ్మ, చేజర్ల ఇబ్రహీం, తాళ్లూరు సుధాకర్‌నాయుడు, శానం హరి, ప్రొఫెసర్ వెంకటేశ్వరనాయుడు, హరీష్, గొట్టిపాటి రాము, నలమోతు శ్రీనివాసులు, మనోహర్, వర్థినేని శ్రీనివాసులు, కొళ్ళూరి నారాయణ, చల్లా శ్రీహరి, కావలి వెంకటేశ్వర్లు, చెన్నూరు అరుంధతీయవాడ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్రి శ్రీవాణిని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పర్రి శ్రీనివాసులు భార్య శ్రీవాణిని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పరామర్శించారు. పర్రి శ్రీవాణి క్యాన్సర్‌తో తిరుపతి వైద్యశాలలో చికిత్స చేయించుకొని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న మాలేపాటి ఆదివారం వారి నివాసానికి శ్రీవాణిని పరామర్శించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి నాయకులు తుళ్ళూరు మల్లికార్జున, మర్రి రవి, అరగల కృష్ణయ్య, పతంగి వెంకటేశ్వర్లు, గోవిందరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలనలో ఫోన్ ట్యాపింగ్‌ల ప్రసక్తి వుండదు



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఫోన్ ట్యాపింగ్‌లు వుండవని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో వున్న ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాపింగ్ చేయాల్సిన అవసరం జగనన్నకు కానీ పార్టీ కార్యాలయ అధికారులకు కానీ వుండదన్నారు. అయితే సోదర ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తోడేలులాంటి నారా చంద్రబాబునాయుడు పంచకు చేరడం బాధాకరమన్నారు. మోసం చేసే వ్యక్తి చంద్రబాబు అన్నారు. సింహంలా ఏదైనా ధైర్యంగా ఎదుర్కొనే సత్తా వున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఎందుకో వత్తిడికి లోనయ్యారని తెలిపారు. ఇప్పటికైనా మునిగిపోయిందేమి లేదని జగనన్నకు శ్రీధర్‌రెడ్డి క్షమాపణ చెప్పి ఆశీస్సులు పొందాలన్నారు. శ్రీధర్‌రెడ్డి ఇటీవల మీడియాతో మాట్లాడుతూ తన ప్రాణం వున్నంత వరకు జగనన్న వెంటే వుంటానని చెప్పారన్నారు. ప్రాణం పోతే తప్ప జగనన్నను వీడేది లేదని చెప్పిన శ్రీధర్‌రెడ్డి ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. సియంతో, పార్టీ పెద్దలతో మాట్లాడి పనులు సాధించుకునే వ్యక్తి కోటంరెడ్డి అన్నారు. కావలి నియోజకవర్గంకు సంబంధించి పదవుల పంపిణీ విషయంలో ఆయన పట్టుపట్టి మనకు రావాల్సిన పదవులు సాధించుకున్నా తాము మౌనంగా వున్నామన్నారు. పట్టుబట్టి పనులు సాధించుకునే సోదరుడు శ్రీధర్‌రెడ్డి ఇలా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్ధం కావడం లేదన్నారు. ఈ సమావేశంలో కావలి ఎయంసి ఛైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, దగదర్తి మండల అధ్యక్షులు తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు చిన్నారులకు పెన్షన్ మంజూరు



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం పెనుబల్లి గ్రామంలోని షేక్ రహింభాషా , షేక్ రిహాన్ అనే ఇద్దరు పిల్లలు హిమోఫిలియా అనే వ్యాధితో బాధపడుతున్నారు. వీరికి ఒక్కోక్కరికి పదివేల రూపాయలు వంతున డిఎంఅండ్ హెచ్ఓ పెన్షన మంజూరు చేయడం జరిగింది. ఇద్దరు చిన్నారులకు గ్రామ సర్పంచ పెంచలయ్య చేతులు మీదుగా అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో సెక్రటరీ శ్వేత తదితరులున్నారు.

## సిపియస్ విధానం రద్దుకై పోరాటం



**వరికుంటపాడు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త** : సిపియస్ విధానాన్ని రద్దు చేసేంత వరకు పోరాటాలు చేస్తామనీ యూటిఎఫ్ మండల నూతన అధ్యక్షుడు ఎల్ వి నారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటిఎఫ్ మండల నూతన కమీటీ ని జిల్లా కార్యదర్శి బి. శివప్రసాద్ ఆధ్వ ర్యంలో ఎన్నుకోగా మండల అధ్యక్షుడు గా ఎల్వి నారాయణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్య దర్శిగా వివి సుబ్రమణ్యం, కోశాధికారిగా డి. చంద్రమౌళి, గౌరవ అధ్యక్షుడుగా పి. వెంకటేశ్వర్లు, అసోసియేట్ అ ధ్యక్షులుగా డి. రమణయ్య, ఎస్ నిర్మల కార్యదర్శులు ప్రసాద్, మాలకొండయ్య, రమేష్బా బు, ఈశ్వరయ్య , శ్రీ లత, స్వరూపారాణి, జిలానీ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎల్ వి. నారాయణ మాట్లాడుతూ సిపియస్ విధానాన్ని రద్దు చేయాలనీ, పిఆర్సీ, డిఏ బకాయిలను వెంటనే విడు దల చేయాలనీ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన న్నారు. జిల్లా కార్యదర్శి శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలనీ పిలు పునిచ్చారు. యంయల్సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులు అయిన పి. బాబురెడ్డి, మీగడ. వెంకటేశ్వరరెడ్డి, లను గెలిపించి, ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా భాధ్యులు నాగార్జున, షేక్ కరి ముల్లా , డి. వెంకటేశ్వరరావు, దామెదర్ సీనియర్ నేతలు సుబ్బారావు, హరిశ్చంద్రప్ర సాద్, వెంకటసుబ్బ య్య, కాంతారావు, వడ్లమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గోన్నారు.

## దివ్యాంగులకు అన్నం ప్లేట్లు పంపిణీ

**కావలి రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** కావలి సమీ పంలోని ముసునూరు దివ్యాంగుల కాలనీలో ఆది వారం దివ్యాంగులకు గంగిశెట్టి వెంకట సుబ్బారావు అన్నంప్లేట్లు. బౌల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షులు, ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మండవ వెంకట్రావు మాట్లాడారు. గంగిశెట్టి వెంకట సుబ్బారావు ప్రతి ఏడాది దివ్యాం గులకు టిఫిన్ బాక్సులు, గొడుగులు. హాట్బాక్స్లు, పప్పుల డబ్బాలు ఇస్తూ వుంటారన్నారు. ఆయనకు దివ్యాంగులు, కాలనీ వాసులు రుణపడి వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నటరాజపిళ్లై, దివ్యాంగులు పాల్గొన్నారు.



## జక్కేపల్లిగూడూరులో ఇదేమి ఖర్మ కార్యక్రమం

**బిట్రగుంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు పంచాయతీలోని కమ్మపాళెం గ్రామంలో ఆదివారం సాయంత్రం మండల టిడిపి ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్బంగా మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులకు గిట్టుబాటు ధరలు లేవని విమర్శించారు. గ్రామంలో ఏ ఒక్క సిమెంట్ రోడ్డు కానీ వీధి దీపాలు వేసిన పాపానపోలేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆ కాశాన్నంటాయన్నారు. మహిళలపై అఘాత్యలు పెరిగాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. టిడిపి కావలి నియోజకవర్గ ఇన్చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదే శాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్. సుధీర్బాబు, కోడూరు వెంక టేశ్వర్లరెడ్డి, యర్రం వెంకటేశ్వర్లరెడ్డి, కాండ్ర రఘురామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మురుగళ్ళలో మెగా వైద్యశిబిరం



**ఆత్మకూరు, ఫిబ్రవరి5ప్రభాతవార్త:** మండలంలోని మురుగళ్ళ గ్రామంలో ఆదివారం శ్రీ వెంకటేశ్వర ప్రజా వైద్యశాల, గ్లోబల్ హెల్త్ సిటీ సంయుక్తంగా మెగా వైద్యశిబిరం నిర్వహించారు . ఈ శిబిరంలో ఎస్వి ప్రజా వైద్యశాల అధినేతలు డాక్టర్ ప్రణీత్, ప్రముఖ గైనకాలజిస్ట్ హారిక లు రోగులకు పరిక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 2వేల మంది రోగులకు వైద్యపరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అంద జేశారు. ఈ శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యశాల సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వమానవ కళ్యాణానికి భగవద్గీతే మార్గం




**కలువాయి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** విశ్వమానవ కళ్యాణానికి భగవద్గీతే మార్గమని ప్రతి ఇంట్లో గీతా గ్రంథం,

ప్రతి వ్యక్తికి భగవద్గీతా జ్ఞానం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందనికలువాయి హిందూ ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు పేర్కొన్నారు. మండలంలోని తుమ్మరపల్లి కొలవపల్లి గ్రామాలలో కలువాయి హిందు ధర్మపరిరక్షణ సమితి ఆద్వర్యంలో ఆదివారం ఇంటింటికి భగవద్గీత కార్యక్రమాన్ని నిర వ్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని రామాలయం నుండి కార్యక్రమాన్ని ప్రారంబించి భగవద్గీత గొప్పతనాన్ని ప్రతి కుటుంబానికి సభ్యులు తెలియజేశారు. గ్రామాలలోని సుమారు వంద కుటుంబాల వారికి భగవద్గీత గ్రంధాలను అందించారు. గ్రామ వీధులలో భగవద్గీత హిందు ధర్మంపై నినాదాలు చేశారు. మండలంలోని అన్ని గ్రామాలలోఈకార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్య క్రమంలో సమితి సభ్యులు మల్లికార్జున, ప్రసన్నకుమార్, జి. వి రమణయ్య, శ్రీనివాసులు, శివకుమార్, విశ్వనాద్రెడ్డి, మహేష్, రమణయ్య, దయాకర్రెడ్డి, పవన్కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రక్తదానం చేయడమనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఆదివారం వివేకానంద యువజన సంఘం, రెడ్క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిొంచిన మెగా రక్తదానం శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యువత చెడువాసాల జోలికి పోకుండా రక్తదానం యొక్క ఆవశ్యకతను అవగాహన చేసుకుని సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా రక్తదానం చేయడమనేది ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. వివేకానంద యువజన సంఘం అధ్య క్షులు వంశీధర్రెడ్డి అమెరికాలో నివాసం ఉంటున్నా పుట్టిన గడ్డ మీద మమకారంతో ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు దేవాలయాల అభివృద్ధికి పూనుకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ రక్తదానం చేస్తే శరీరం బలహీన పడుతుందని అపోహ యువతలో ఉందని, అది సరికాదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నిర్వహించిన ఈ శిబిరంలో యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి సామాజిక సేవ చేస్తున్న వంశీధర్రెడ్డి, వారి మిత్రమండలిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోవూరు ఎస్సై డి. వెంకటేశ్వరరావు, లేగుంటపాడు ప్రగతి యువ కేంద్రం చైర్మన్ జి. భూపేష్రెడ్డి, డి. వెంకటేశ్వర్లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పొన్నవోలు సుధీర్రెడ్డి, వివేకానంద సంఘం సభ్యులు డి. శ్రీనివాసులు నాయుడు, ఎం. కృష్ణ, కె. దిలీప్, కె. నందారెడ్డి, పి. సురేష్రెడ్డి, సీహెచ్ శ్రీకాంత్, కె. శ్రీను, సుధీర్, పెద్ద సంఖ్యలో యువత ఉన్నారు.

## రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలు ఈ నెల 10 నుంచి



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కోవూరు పట ్టణంలోని సుధాకర్ గార్డెన్లో ఈ నెల 10 నుంచి 3 రోజుల పాటు రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలను జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్నామని అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రాష్ట్ర వనయ వసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలి కోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఈ పోటీలకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రధానంగా కోవూరు మండలం క్రీడలకు పుట్టినిల్లు అన్నారు. ఎంతోమంది క్రీడాకారులు క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి ప్రభుత్వ ఉద్యోగాలు కూడా అనేకమంది పొందారన్నారు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రో కబడ్డీకి విశేష ప్రాధాన్యత ఉందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అనుమతితో జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ రాష్ట్రస్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీల్లో విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు జట్లు పాల్గొంటాయన్నారు. ఈ పోటీలను కబడ్డీని ఆదరించే అభిమానులు, క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్ర స్థాయి ఆహ్వానిత కబడ్డీ పోటీలు ఫిబ్రవరి 10,11,12 తేదీల్లో నిర్వహించేలా ని ర్వాహకులు చొరవ చూపడం అభినందనీయమన్నారు. క్రీడలు దేహదారుఢ్యాన్ని పెంచడమే కాకుండా మా నసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి. లవకుమార్, ఉపాధ్యక్షులు పి. డేవిడ్ జాన్సన్, జాయింట్ సెక్రటరీ జె. విజయానంద్, రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్ ఆర్గనైజర్ జి. విజయ్బాబు, సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు డి. సురేష్రెడ్డి, గౌతమ్ స్వీట్స్ అధినేత పి. సుధాకర్రెడ్డి, ఈసీ సభ్యులు ఏ. సింహాద్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన గోడపత్రిక కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు వేణుగోపాల్, మండల సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజన్రావు, యువజన విభాగం అధ్యక్షులు ఎం. చిరంజీవి, మస్తాన్, రమేష్, ము నెయ్య, చింటూ, శ్రీను, తదితరులు ఉన్నారు.

## వైభవంగా గిన్నె భిక్ష



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి దేవస్థానంలో ఆదివారం గిన్నె భిక్ష కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అంతకుముందు స్వామివారికి ఆలయ అర్చకులు కె. నమ:శివాయ శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. పూలంగి సేవ కార్యక్ర మాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం విజయవంతం



**కోవూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో ఆదివారం వివేకానంద యువజన సంఘం , రెడ్క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరం పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. ఈ సందర్భంగా యువత స్వచ్ఛదంగా పాల్గొని రెడ్క్రాస్కు 80 యూనిట్ల రక్తాన్ని అందజేశారు. అనంతరం స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువతకు కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎంపీడీవో శ్రీహరిలు సర్టిఫికేట్లు అందజేశారు. అంతకుముందు శిబిరాన్ని జోనయతి ప్రజ్వలన కావించి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఇనమడుగు గ్రామం నడిబొడ్డులో ఉన్న వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ శిబిరంలో పాల్గొన్న అధికారులకు వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువా, బొకే, మెమెంటోతో అధ్యక్షులు వంశీధర్రెడ్డి ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. వివేకానంద సంఘం సభ్యులు డి. శ్రీనివాసులు నాయుడు, ఎం. కృష్ణ, కె. దిలీప్, కె. నందారెడ్డి, పి. సురేష్రెడ్డి, సీహెచ్ శ్రీకాంత్, కె. శ్రీను, సుధీర్, పెద్ద సంఖ్యలో యువత ఉన్నారు.

## వవ్వేరులో పల్లెపల్లెకు జనసేన



**బుచ్చి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని 19 వవార్డులో వవ్వేరు గ్రామంలో యిప్పలం మురళి ఆధ్వర్యంలో పల్లెపల్లెకు జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో అధ్య క్షులు మాదవ్ మాట్లాడుతు జనసేనాని పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జిల్లా జనసేన పార్టీ ఇంచార్జి మ నుక్రాంత్రెడ్డి సూచనల మేరకు బుచ్చి టౌన్లో ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. జనసైని కులు ప్రతి ఇంటికి తిరిగి పార్టీ సిద్దాంతాలతోపాటు ప్రజలకోసం జనసేన చేస్తున్న పోరాటాల గురించి కరప త్రాల ద్వారా వివరించారు. అర్హులైన వారికి సంక్షేమపథకాలు రావడం లేదని, కరెంటు బిల్లులు సాకుతు సంక్షేమపథకాలు ఎత్తివేస్తున్నారని ప్రజల తమ దృష్టికి తీసుకొని వచ్చి వాపోయారని అన్నారు. గ్రామంలో ప్రజలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వారు తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకొని జనసేన నాయకులు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. సంక్షేమం పేరుతో అభివృద్దిని విస్మరించడం సరికాదని అన్నారు. మండల పార్టీ ఉపాధ్యాక్షులు తుమ్మల ప్రసాద్, జనసె నికులు సుదీర్, వెంకటరమణ, సురేష్, సాయి, మురళీ, సుమంత్, రఫీ, వీరమహిళ సునంద తదితరులు పాల్గోన్నారు.

## చింతగుంటలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి




**అల్లూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని చింతగుంట కాలనీలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఆదివారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. అల్లూరు మండల రూరల్ అధ్యక్షులు బండి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వల్ల పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. పేదల పక్షాన పోరాడేది ఒక్క తెలుగుదేశం పార్టీయేనన్నారు. టిడిపిని ఆశీర్వదించాలని కోరారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలగాటి శ్రీనివాసులురెడ్డి, బిట్రగుంట చైతన్య, కలికి శేఖర్రెడ్డి, కత్తుల శ్రీకాంత్, చెంతాటి రాజశేఖర్బాబు, కావలి జగన్మోహన్రావు, పుట్టయ్య, రాగాల శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విశ్వనాధునికి స్వరార్చన చేసిన పద్మావతి శ్రీదేవి



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** ఎన్నో కళాత్మక చిత్రాలు తీసి శాస్త్రీయ సంగీతానికి, నృత్యానికి పునర్జీవం ఇచ్చిన ప్రముఖ దర్శకుడు కె. విశ్వనాథ చలనచిత్ర సీమ వున్నంత వరకు గుర్తుంటారని శ్రీసేవా సమితి వ్యవ స్థాపక అధ్యక్షురాలు, బిజెపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి తెలిపారు. సాధన సమితి మారుతీ రామారావు ఆధ్వర్యంలో కావలి రెడ్క్రాస్ మిద్దెపైన ఆదివారం విశ్వనాధునికి స్వరార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని కె. విశ్వనాథ చిత్రాల్లోని పాటలు పాడారు. ఆయన గొప్పతనాన్ని కొనియాడారు. మెగాస్టార్ చిరంజీవి, కమలహసన్ తదితర ప్రముఖ నటులకు మంచి స్థాయి కల్పించిన మహనీయుడు విశ్వనాథ అన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల గాయకులు రామచంద్రరావు, శర్మ, శ్రీధర్, ఉమాస్వర్ణలక్ష్మి, జయశ్రీ తదితరులు పాల్గొని పాటలు పాడారు.

## ప్రతిభాపరిక్షల్లో రవిపాఠశాల విద్యార్థుల ప్రతిభ



**వింజమూరు, ఫిబ్రవరి5ప్రభాతవార్త:** అపస్మ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో జరిగిన ప్రతిభాపరిక్షల్లో వింజ మూరులోని రవి ఉన్నతపాఠశాల విద్యార్థులు విజయం సాధించారని రవి పాఠశాల డైరెక్టర్లు జి. శ్రీనివాసులు , మహేష్లు తెలిపారు. ఆదివారం వారు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జరిగిన ప్రతిభా పరిక్షల్లో అన్ని ని యోజకవర్గాల నుండి 400మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 30మంది విద్యార్థులను ఎంపిక చేశారన్నారు. రవిపాఠశాలకు చెందిన జి. రిషీంద్ర 19వ స్థానం, ఆర్. జయప్రకాష్రెడ్డి 28వ స్థానాన్ని పొంది నియోజకవర్గంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారన్నారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. గెలుపొందిన విద్యార్థులను అపస్మ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ , నేతాజీ సుబ్బారెడ్డిలు అభినందించారు.

## ముస్లింమైనార్టీ నాయకుని కుమారుని వివాహ వేడుకల్లో వైసిపి నాయకులు



**వింజమూరు, ఫిబ్రవరి5ప్రభాతవార్త:** వింజమూరు మండల ముస్లింమైనార్టీ సంఘం అధ్యక్షుడు షేక్ నజీర్కుమారుడు షేక్ మహబూబ్ అలీ వివాహానికి వైసిపి నేతలు సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, మండల కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, ఎం. శ్రీనివాసులు యాదవ్లు హాజరై వరుడుని ఆశీర్వదించారు.

## శ్రీలక్ష్మీ గణపతి స్వామి వారికి వెండికవచం బహుకరణ



**సంగం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి,కామాక్షితాయికి సంగం మండలం అమరపనాయుడు కండ్రికకు చెందిన మాలేపాటి చిట్టిబాబు దంపతులు శ్రీలక్ష్మీగణపతి స్వామి వారికి ఒక కేజి ఐదువందల యాభై ఏడు గ్రాముల వెండి కవచం మరియు ఒక కేజి నాలుగు వందల యాభై మూడు గ్రాముల వెండి మకరతోరణం భక్తితో సమ ర్పించారు. సా ్వమి వారి నిత్యాన్నదానానికి 33001 రూపాయాలు అందజేశారు. చైరె ్మన్ పుట్టా లక్ష్మీసు బ్రమణ్యంనాయుడు, కార్యనిర్వహణాధికారి జొల్లు వెంకటసుబ్బయ్య, దాతలను శ్రీవారి దర్శనం చేయించి వారిని సత్కరించారు. దాతలకు స్వామి వారి శేష వస్త్రం సమర్పించారు.దేవస్దానం పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, దేవస్దానం సిబ్బంది ఉన్నారు.

## వైభవంగా నందివాహన సేవ



**కోవూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు గ్రామంలో వెలసి ఉన్న శ్రీ భద్రావతి సమేత భావనారుషి ఆలయంలో బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం స్వామి వారు, అమ్మవారు నంది వాహన సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో హోమాలు, పూజలను సాంప్ర దాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనం తరం గ్రామోత్స వ కార్యక్రమాన్ని కన్నులపం డువగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయ కర్తలుగా దివి శ్రీనివాసులు, వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. చుట్టుపక్కల ప్రాం తాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీలలో నెల్లూరు చిన్నారులకు ప్రథమ స్థానం



**నెల్లూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** 3వజాతీయ ఓపెన్ కరాటే కుంగ్‌ఫూ రాష్ట్ర చాంపి యన్‌షిప్ పోటీలు తెలంగాణా రాష్ట్రంలోని ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్‌లో జరిగాయి. ఈ పోటీలలో నెల్లూరు జిల్లా అయ్య ప్పగుడి సెంటర్‌లో నివాసం ఉంటున్న షేక్ ఇబ్రహీం కుమారుడు షేక్ అనస్తకీ, షేక్ అనీస్ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. వీరికి త ెలంగా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించి అవార్డులు అందజేశారు.

## గిరిజనుల రిజర్వేషన్ శాతాన్ని పెంచాలి



**నెల్లూరుటౌన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** అన్ని రంగాలల్లోనూ గిరిజన రిజర్వేషన్ 10 శాతానికి తగ్గకుండా పెంచాలని యానాది, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. నెల్లూరు నగరంలోని వెన్నెలకంటి రాఘవయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల వలె ఏపీలో కూడా గిరిజనుల రిజర్వేషన్‌ను 10 శాతానికి తగ్గకుండా పెంచాలని యానాది గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బూదూరు కేశవ రామ్ డిమాండ్ చేశారు. ఆదివారం వెన్నెలకంటి రాఘవయ్య భవన్‌లో రిపబ్లిక్‌డే సందర్భంగా అవార్డులు పొందిన యానాది ఉద్యోగులకు యానాది గిరిజన ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అన్ని శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఎస్టీ సర్టిఫికేట్లతో ఉద్యోగాలు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని, పదోన్నతుల్లో రోస్టర్ కచ్ఛితంగా పాటించాలన్నారు. యానాది ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. నిరుపేద యానాదుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం అవార్డు పొందిన ఏడు మంది ఉద్యోగులను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ప్రారంభానికి ముందు ప్రాంగణంలోని వెన్నెలకంటి రాఘవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యానాది గిరిజన ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చేవూరు సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు బూదూరు కేశవరామ్, ప్రధాన కార్యదర్శి మలికి చెంచయ్య, కోశాధికారి రాజ మౌళి, శ్రీమంతుల మురళీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ చలంచర్ల రవీంద్ర, యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.సి.పెంచలయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాకాని వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు తిరివీధి సతీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి రాపూరు మురళీ, కోశాధికారి యల్లంపల్లి రమేష్, పుత్తూరు శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, ఇండ్ల రమ్య, కల్లూరు వరలక్ష్మీ, కోటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దివ్య హత్య కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే ఊరుకోం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** దివ్య హత్య కేసులో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించకపోతే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. కావలి ఏరియా వైద్యశాలలో దివ్య మృతదేహాన్ని ఆదివారం సందర్శించిన మలేపాటి ఆవేదనకు గురయ్యారు. కుటుంబ సభ్యుల్ని ఓదార్చి మీడియాతో మాట్లాడారు. దగదర్తి మండలం బోడిగుడిపాడు గ్రామానికి చెందిన పోలుబోయిన రఘురామయ్య, మాధవి దంపతుల కుమార్తె దివ్య అని తెలిపారు. ఐదు నెలల క్రితం దివ్యకు, రావూరు గ్రామానికి చెందిన రాజేంద్రతో వివాహం జరిగిందన్నారు. అప్పటి నుండి కట్నం తెమ్మని దివ్యను వేధిస్తూ చిత్రహింసలు పెట్టి చివరకు హత్య చేశారన్నారు. ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారన్నారు. ఒక చేయి సరిగా లేక దివ్యాంగురాలైన దివ్య ఫ్యాన్ రెక్కకు ఉరి ఎలా వేసుకుంటుందని మాలేపాటి పోలీసులను ప్రశ్నించారు. దివ్య మృతి చెందిన అనంతరం ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా నేరుగా కావలి ఏరియా వైద్యశాలకు తరలించడం ఏమిటన్నారు. దివ్య మృతి సంఘటనపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. పోలీసులు దివ్య కేసును నిష్పక్షపాతంగా వ్యవహరించి వారి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అలాకాని పక్షంలో జరిగే పరిణామాలకు పోలీసులు పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరికలు చేశారు. మాలేపాటి వెంట టిడిపి నేతలు, బోడిగుడిపాడు గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశ్వసాయి ర్యాంకర్లకు ప్రతిభా పురస్కారాల పంపిణీ



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త-విద్య** విశ్వసాయి విద్యాసంస్థల్లో వివిధ పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచి ర్యాంకర్లుగా నిలిచిన విద్యార్ధులకు ఆదివారం నగరంలోని స్ధానిక కస్తూర్బా కళాక్షేత్రంలో ప్రతిభా పురస్కారాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్‌రావు పాల్గొని మాట్లాడారు. విశ్వసాయి కళాశాలలో చదువుతున్న విద్యార్ధులు ఐఐటి, నీట్, ఎన్‌ఐటి, వంటి పోటీ పరీక్షల్లో ప్రధమస్ధానంలో నిలువటం గర్వకారణమన్నారు. గురువులు, తల్లిదండ్రుల మాటలను పెడ చెవిన పెట్టకుండా కష్టపడి చదివి ప్రతి విద్యార్థి ఉత్తమంగా నిలువాలని కోరారు. పోటీ పరీక్షల్లో గెలుపోటములు సర్వసాధారణమని, ఓడిన వారు రెట్టించిన ఉత్సాహంతో తిరిగి ప్రయత్నించాలన్నారు. క్రమశిక్షణతో రాణిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అనేందుకు ఎందరో ఉత్తముల జీవితాలు మన కళ్ల ముందు కనిపిస్తాయని, విద్యార్ధులు చదువుతోపాటూ నైపుణ్యాలను కూడా పెంచుకోవాలన్నారు. అనంతరం జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు మాట్లాడుతు విద్యార్ధులు ఉత్తమ విద్యను అందించటంతో పాటూ క్రీడలు, పోటీ పరీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు ,సమాజ సేవ వంటి వాటిలో కూడా శిక్షణ ఇవ్వటం విశ్వసాయి విద్యాసంస్ధలకే చెల్లిందన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్ధులు రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని ఆయన కోరారు. విశ్వసాయి విద్యాసంస్ధల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు అత్యల్ప ఫీజులతో ఉత్తమమైన విలువలు కలిగిన విద్యను ఒత్తిడి లేకుండా బోధించటం విశ్వసాయి విద్యాసంస్ధల ప్రత్యేకత అని తెలిపారు. తమ విద్యార్ధులు అన్నీ విభాగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించటం గర్వకారణమన్నారు. ఇందుకు సహకరించిన వారికి ఆయన ధన్యవాదాలుతెలిపారు. ఐదు అంచల విద్యావిధానం, నిరంతరం పర్యవేక్షణ, వంటి విధానాలు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సహకరించాయన్నారు. అనంతరం ర్యాంకర్లకు ప్రతిభా పురస్కారాలను పంపిణీ చేశారు.తోలుత జ్యోతి ప్రజవ్వల గావించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం విద్యాసంస్ధల నిర్వాహకులు ముఖ్యఅతిధులను శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగాసత్కరించారు. ఈ కార్య క్రమంలో వైస్ చైర్మన్ జి.కృష్ణమోహన్, చైర్ పర్సన్ ఎన్.రుక్మిణి, ప్రిన్సిపాల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయికి బంగారు ముక్కుపుడక బహుకరణ



**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవార్ల సన్నిధిలో అమ్మవారికి బంగారు ముక్కుపుడక 3 గ్రాముల 550 మిల్లి గ్రాములు విలువైన దానిని నెల్లూరు రామూర్తి నగర్ వాస్తవ్యులు వేమిరెడ్డి సనత్‌కుమార్‌రెడ్డి పద్మ దంపతులు అమ్మవారికి బహుకరించారు.దాతలకు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,కార్యనిర్వహణాధికారి జొల్లువెంక టసుబ్బయ్య ప్రత్యేక పూజలు చేయించి దాతకు స్వామి వారి శేషవస్త్రం అందించారు. అనంతరం తీర్ద ప్రసాదాలుఅందజేశారు.పాలక మండలిసభ్యులు తిరువాయిపాటి నందకుమార్, దేవస్దానం సిబ్బంది పాల్గోన్నారు.

## మేకపాటి విధేయుడికే సొసైటీ పట్టం



**వింజమూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త:** ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి విధేయుడు, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజా రావుకే మూడవసారి ముచ్చటగా వింజమూరు వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మెన్‌గా నియమించబడ్డారు . ఆదివారం జూపల్లి రాజారావ్ తన సహచర నాయకులతో కలసి సొసైటీ కార్యాలయంలో మరో దపా చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి శాంతికుమారి ఆశీస్సులతో స్థానిక వైసిపి నాయకుల సహకారంతో మరో దపా చైర్మెన్‌గా కొనసాగనున్నానన్నారు. తాను మొదటిసారిగా పదవీబాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ ఎరువులు, విత్తనాలు రైతులందరికీ అందేలా చూశానన్నారు . దీర్ఘకాలిక రుణాలు 1.20 కోట్ల రూపాయలు, స్వల్పకాలిక రుణాలు 2.30కోట్ల రూపాయలు, ఎస్టీ అదర్స్ రుణాలు 2.30కోట్ల రూపాయల రుణాలను అందించామన్నారు. గత ఏడాది బ్యాంక్‌లో గోల్డ్ లోన్ ఇచ్చేందుకు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామన్నారు.తన పాలన కాలంలో పాలకవర్గం అందించిన తోడ్పాటు మరువలేనిదన్నారు. తాను విజయవంతంగా విధులు నిర్వహించేందుకు సహకరించిన వారందరికీ పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బయపురెడ్డి మురళీరెడ్డి, సన్నపురెడ్డి చెంచురెడ్డి, సొసైటీ సిఇఒ ఎం.రమణయ్య, సహకార బ్యాంక్ మేనేజర్ అల్లూరు రామనాధం, వైసిపి మండల కన్వీనర్ రేవునూరు శ్రీనివాసులురెడ్డి, వైకాపా నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి తది తరులు పాల్గొన్నారు.

## బొల్లినేని ధనుష్‌కు అభినందనలు



**వింజమూరు,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజకవర్గ, తెలుగుదేశంపార్టీ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ కుమారుడు బొల్లినేని ధనుష్ 2023 సంవత్సరం నేషనల్ బిజినెస్ ఎక్సలెన్స్ అవార్డును ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ హరిచందన్ విశ్వభూషణ్ నుండి శనివారం అందుకున్నారు. ఈసందర్భంగా మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులుయాదవ్, నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు లు ధనుష్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టాలెంట్ టెస్ట్‌లో శ్రీసాయి మహావిద్యాలయ విద్యార్థికి ద్వితీయబహుమతి



**నెల్లూరు,ఫిబ్రవరి4 ప్రభాతవార్త-విద్య** అపసా ్మ ఆధ్వర్యంలో నగరంలోని స్దానిక టౌన్‌హాల్‌లో నిర్వహించిన ఎంఎంటిఎస్ఈ జిల్లాస్ధాయి టాలెంట్ టెస్ట్‌లో నగరంలోని స్ధానిక వేదాయపాలె ంలోని శ్రీ సాయి మహా విద్యాలయ విద్యార్ధిని బి.నిషిత కి ద్వితీయస్ధానం దక్కింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నారాయణ మాట్లాడుతు జిల్లాలోని 150 ప్రయివేట్ పాఠశాలలోని 5000మందికి పైగా విద్యార్ధులు న్వి హించిన ఈ టాలెంట్ టెస్ట్‌లో తమ విద్యార్థి ద్వితీయస్ధానాన్ని కైవశం చేసుకోవటం గర్వకారణమన్నారు. నిషిత రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యతో పాటు ఉద్యోగ కల్పనే డిబిఎస్ లక్ష్యం



**కావలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** విలువలతో కూడిన విద్యతో పాటు ఉద్యోగ కల్పనే డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల లక్ష్యమని ఈ కళాశాల కార్యదర్శి డాక్టర్ దామిశెట్టి బాలసురేష్‌బాబు తెలిపారు. కావలి డిబిఎస్ కళాశాలలో ఆదివారం బహుళ జాతీయ కంపెనీ హెచ్‌సిఎల్ ఆఫ్ క్యాంపస్ ఎంపికలు జరిగాయి. 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆఫ్ క్యాంపస్ బృంద చర్చలతో పాటు వ్యక్తిగత మౌఖిక పరీక్షలు నిర్వహించారన్నారు. వారిలో 120 మంది విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో సంతోషంగా వుందన్నారు. సోమవారం కళాశాలలో ఆన్ క్యాంపస్ ఎంపికలలో డిబిఎస్ కళాశాలలో చదువుతున్న నాల్గవ సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ ఎంపికలు జరుగుతాయన్నారు. ప్రతి విద్యార్థి ఈ మంచి అవకాశాన్ని వినియోగించుకొని ఉజ్వల భవిష్యత్‌కు బంగారు బాట వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, ఎవో రమే ష్‌బాబు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్.నాగకిషోర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఇన్నోవా వాహనాన్ని ఢీకోన్న టమోటో వ్యాను

**రాపూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** రాపూరు మండలంలోని గోనుపల్లి గ్రామం వద్ద ఆదివారం ఆగి వున్న ఇన్నోవా వాహనాన్ని వేగంగా వచ్చినటమోటో లారీ ఢీ కోన్న సంఘటనలో ఇన్నోవా వాహనంలోని నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. విజయవాడకుచెందిన కోందరు భక్తులు దైవదర్శనార్ధం పెంచలకోనకు వెల్లి స్వామి వారిని దర్శించుకోని తిరిగి వెల్తు గోనుపల్లిగ్రామ సమీపంలో జాతియ రహదారి పక్కన వున్న గోనుపల్లి సర్వీసురోడ్డులో వాహనం ఆపి వుండగా కలువాయినుండి రాపూరుకు టమోటాలు వేసుకోని వస్తున్న వ్యాను వేగం వచ్చి ఆగివున్న ఇన్నోవాను ఢీకోట్టింది. దీంతో వాహనంలోనిజానకీ, గాంధీ, జయలక్ష్మీ, ఉమా మహేశ్వరీ అనే నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం రాపూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు తరలించారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కాంతి కుమార్ తెలిపారు.

## కోనలో స్వామి వారి అన్నదానానికి రూ.1,00,116ల విరాళం



**పెంచలకోన(రాపూరు), ఫిబ్రవరి 5 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి ఆదివారం రూ.1,00,116ల విరాళాన్ని ఆందజేశారు. నెల్లూరు జిల్లా, కలువాయి మండలం, బాలాజీ రావు పేటకుచెందిన ముదిరెడ్డి నారాయణ రెడ్డి వారి దర్మపత్ని శారద,కుమారుడు రేవంత్‌లు ఈ విరాళాలన్ని ఆలయ ప్రధానార్చకుడుపెంచలయ్య స్వామి ద్వారా ఈ విరాళాన్ని ఆలయ సిబ్బందికి ఆందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది వున్నారు.

## కొంతమంది పార్టీలు మారినందు వల్ల నష్టం లేదు



**సంగం పిబ్రవరి 5 ప్రభాతవార్త** సంగం మండలం మర్రిపాడు గ్రామంలో రెండోవరోజు గడగడపకు కార్యక్రమాన్ని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌కుమార్‌రెడ్డి నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి కుమార్తె అనన్యారెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఆయన ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపధకాల గురించి వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతు భారతదేశంలో నే ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు.పార్టీ అభివృద్ధి కోసం ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు గృహసారధులు,వాలింటర్లు పూర్తి స్ధాయిలో పనిచేస్తున్నారని వారుని అభినందించారు.జిల్లాలో కొని చోట్ల కొంత మంది పార్టీ మారుతున్నారని వారి వల్ల పార్టీకి నష్టం లేదని అన్నారు. వెంటనే ముఖ్యమంత్రి ఆనియోజకవర్గాలలో ఇన్‌చార్జిలను పెట్టడం జరిగిందని చెప్పారు.ఈ విషయంలో పెద్దగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు.రాత్రి సమయంలో కూడా ఎమ్మెల్యే ఆప్యాయతగా ప్రజల్ని పలకరిస్తు గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకా ర్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘనాదరెడ్డి,ఎంపిటిసి సభ్యులు ముడి మల్లికార్జునరెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి సభ్యులు ఎం.దేవసహాయం,మానికల చందు,వాసుదేవరెడ్డి,పలువురు అధికారులు,వైసిపి నాయకులు పాల్గోన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గడప గడపకు జనసేన కార్యక్రమం



**నెల్లూరు,ఫిబ్రవరి5 ప్రభాతవార్త-విద్య** జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు జనసేన కార్యక్రమాన్ని ఆదివారం నగరంలోని స్ధానిక మూడవడివిజన్ మైపాడు రోడ్డు వేణుగోపాల్ నగర్ నుండ ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు, నగరఇన్‌చార్జ మనుక్రాంత్ చెన్నారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వైకాపా పార్టీ అధికారంలోకి వచ్చి మూడునర్న సంవత్సరాలు పూర్తిఅయినా అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. చేనగాని పాలనతో ముక్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రా ష్టాన్ని అప్పుల పాలు చయటంతో పాటూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రాను మిగిల్చారన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానం టుతున్నాయని , దీనిని తగ్గించి ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం ప్రజలపై మరిన్ని పన్నులను వేసి బారాలను అధికం చేసిందన్నారు. నూతన పన్ను విధానం, మద్యం పాలసీ, ఇంటి పన్నుల పెంపు, వాహనాలపై సెస్, పెట్రో, డీజిల్, గ్యాస్ ధరల పెంపు వంటి విధానాలు సామాన్య ప్రజలకు శారాఘాతంగా మారాయన్నారు. ప్రత్యేకహోదా సాధిస్ధానని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి ఎన్నికలు అయ్యాక కేసులకు బయపడి రాష్ట్ర ప్రయోజనాలను కేంద్రం ముందు తాకట్టు పెట్టాన్నారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులకు, పెన్షనర్స్‌కు జీతాలు కూడా సరైన సమయంలో ఇవ్వలేని దుస్ధితిలో రాష్ట్రం ఉందని , వైకాపా అసమర్ధ పాలనే ఇందుకు ప్రత్యేక్ష్య నిదర్శనమన్నారు. అలాగే రాష్ట్రంలో హత్యలు, దోపిడీలు, దాడులు పెరిగిపోయాయని, క్రైమ్ క్యాపిటల్‌గా రాష్ట్రం మారిపోయిందన్నారు. దీనిని రూపు మాపేందుకు తమ అధినేత పవన్‌కళ్యాణ్ రాజకీయాల్లోకి వచ్చారని, ఆయన స్ఫూర్తితో పుట్టిన ఊరికి మంచి చేయ్యాలని విలాసవంతమైన జీవితాన్ని వదిలి, ఇతర దేశాలనుండి నగరానికి కుటుంబాన్ని తీసుకురావటం జరిగిందన్నారు. ప్రజలు తనకు అవకాశం ఇస్తే నెల్లూరు నగరంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడతా నన్నారు. నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు మాట్లాడుతు ప్రజలకు సేవ చేయ్యాలనే ఉద్దేశ్యంతో తమ అధినేత ఆశయాలు మెట్టి ఆయన బాటలో నడిచి విలాసవంతమైన జీవితాన్ని, కోట్ల రూపాయల ఆస్తిని వదులుకుని ప్రజలకు సేవ చేయ్యాలని తమ జిల్లా అధ్యక్షుల మనుక్రాంత్ చెన్నారెడ్డి నగరానికి రావటం జరిగిందన్నారు. ప్రజలు మంచి వారిని ఆదరించాలని ఆయన కోరారు. అనంతరం మూడవ డివిజన్‌లో భారీ ర్యాలిని నిర్వహించి ప్రజలతో మాట్లాడి స్ధానిక సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయులు భవాని రవికుమార్, కోలా విజయలక్ష్మీ, తీగల చంద్రశేఖర్, బద్దిపూడి సుధీర్, మున్వర్, గూడూరు వెంకటేశ్వర్లు, షేక్ ఆలియా, హరిరెడ్డి, శ్రీనివాసులు, సురేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.